## ఎస్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ వారి కార్యాలయం, విజయవాడ

పత్రిక ప్రకటన తేది.08.08.2023

## చైన్ స్నాచింగ్, బైక్ మరియు ల్యాప్టాప్ లను దొంగిలించు ముగ్గురు నిందితులు అరెస్ట్.

వారి వద్ద నుండి సుమారు 80 గ్రాముల బంగారు ఆభరణాలు, ఐదు ల్యాప్టాప్ లను మరియు ఎనిమిది ద్విచక్ర వాహనాలు కలిపి మొత్తం సుమారు 11 లక్షలు విలువ దొంగ సొత్తు స్వాదీనం.

ఎన్.టి.ఆర్ జిల్లా నందు జరుగుతున్న దొంగతనాలు మరియు చైన్ స్నాచింగ్ లను నివారించడంలో ప్రత్యేక దృష్టి సారించి నగరంలో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.,గారి ఆదేశాల మేరకు క్రైమ్ ఏ.డి.సి.పి. కృష్ణ మూర్తి నాయుడు, క్రైమ్ ఏ.సి.పి. స్రవంతి రాయ్ ల పర్యవేక్షణలో సి.సి.ఎస్. ఇన్స్పెక్టర్లు వారి సిబ్బందితో కలిసి జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిదిలో పలు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి అనుమానితుల కదలికలపై పూర్తి నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో స్నాచింగ్ కేసుల చూసే సి.సి.ఎస్. బృందానికి రాబడిన సమాచారం మేరకు లా & ఆర్డర్ సిబ్బంది సహకారంతో ది.07.08.2024తేదిన సాయంత్రం కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిదిలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ సమీపంలో అనుమానంగా తిరుగుతున్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించగా అతని పేరు గుంటూరు జిల్లా, తాడేపల్లికి చెందిన దేవళ్ళ గోపి (27 సం.) ఇతను గత నెలలో కృష్ణ లంక మరియు అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ల పరిదిలో జరిగిన రెండు చైన్ స్నాచింగ్ లు చేసి వాటిని ఈ రోజు అమ్ముకోవడానికి విజయవాడ రాగా పోలీస్ వారు అదుపులోనికి తీసుకుని ఆ కేసులకు సంబంధించిన సుమారు 80 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాదీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

అదేవిధంగా ఇటీవల కాలంలో జరుగుతున్న బైక్ దొంగతనాలపై సి.సి.ఎస్. బృందానికి రాబడిన సమాచారం మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిదిలోని వినాయక టెంపుల్ సమీపంలో ఏ.కొండూరు గ్రామానికి చెందిన దారవతు దుర్గా ప్రసాద్ (27 సం.) అను వ్యక్తిని అదుపులోనికి తీసుకుని విచారించి అతని వద్ద నుండి ఎన్.టి.ఆర్. మరియు గుంటూరు

జిల్లాల లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగిలిచిన ఎనిమిది బైక్ లను స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

వివిధ విద్యార్థులు నివాసం ఉండే ఇల్లు మరియు హాస్టల్లో ప్రవేశిస్తూ వారు ఉపయోగించే లాప్ టాప్ లను దొంగిలించే విజయవాడ వై.ఎస్.ఆర్.కాలానికి జక్కంపూడికి చెందిన నల్లిబోయిన నాగబాబు (27 సం.) అను వ్యక్తిని బెంజ్ సర్కిల్ సమీపంలో అదుపులోనికి తీసుకుని విచారించి అతని వద్ద నుండి పలు ప్రదేశాలలో దొంగిలించిన ఐదు లాప్ టాప్ లను మరియు ఒక సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులులలో రికవరీ చేయబడిన బైకులలో ఈ క్రింది తెలిపిన బైకులపై ఎటువంటి ఫిర్యాదులు లేనందున వాటిని స్టేషన్ లో భద్రపరచడం జరిగింది. కావున సదరు బైకులను పోగొట్టుకున్న వ్యక్తులు తగిన ఆధారాలతో వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ లో కలిసి సంప్రదించవలసినదిగా కోరడమైనది.

వాటి వివరాలు:

1. AP 16EB 6311 HERO GLAMOUR
2. AP 37 CP 7218 HERO GLAMOUR
3. AP 07 CS 2123 JUPITER
4. MBLHA11EE89A070 చాయిస్ నెంబర్ గల HERO GLAMOUR